

# గోర చిలుక



ప్రాశిపెద్ది
వెంకటసుబ్బయ్య

"కృష్ణవేణీ! కృష్ణవేణీ!"

వీణ ఆపి, ఆ పద్మాలతివాసీమీద మెల్లగా దానినివాల్చి- వాత్సల్యం తొలకాడే నవ్వుమొగం పైకెత్తి మిలమిలా మెరసే కన్నులతో మీదికి చూచింది.

"కృష్ణవేణీ! కృష్ణవేణీ! కజ్జలందియలు ఘల్లురనంగా, కలికీ రాగదవే!"

"ఏలే! ఎంతమధురంగా ఉంది ఆపిలుపు- అక్కపిలుస్తే ఇలాగుంటుందేమో ఆ ఆవరణ తులకించడంలో- అమ్మ! ఆమెపిలుపుకూడా ఇంతతీయగా ఉంటదేమో?" నిటారుగా నిలచింది కృష్ణవేణిముందుకు లేచి "ఏమిటి కావాలి? కలకండ ఫలకపాలు! గోరసు గోధుమపిండి."

"అక్కయ్యక్కయ్యా."

చెవులుమూసికొంది కృష్ణవేణి. కాస్తతీక్షంగా తలఅట్లుత్రిప్పిచూచింది. "ఎంతటివ్యత్యాసం!" చల్లని గాలితాకున అలలవలె కూలుతీర్చే ఆమెహృదయకాసారంలో మట్టిబెడ్డ విసిరినట్టు పడ్డా దాదిలుకపలుకు- ఆకలత తేరడానికో అన్నట్టు కాస్తక్రిందుచూస్తూ నిలబడిపోయింది సోగగా మేను మెలికవంచి కృష్ణవేణి. కృష్ణవేణికి పదిహేను లేక పదహారేళ్ళవయసుంటుంది. ఎఱ్ఱగోరంచు తెల్లమజిలీనుచీర, తెలి పట్టురవిక, చామనచాయమొగము. నల్లని తలకట్టు, ఆమెవాల్జూపులలో ఏవో ఊహలు తిరుగుతున్నాయి. జవరాలలాగు. శబ్దరహిత పంచలనం మాత్రం ఆమె పెదవులలో తోస్తూంది.

తిరుగా 'కృష్ణవేణీ' అన్నశబ్దం ఆపంజరద్వారం వెలువడి ఆమెచెవులలో పడింది.

పులకించినట్టు ఘుమా రెక్కలోకి, అరచేతులతో వడ పెదలంట నవ్వుకొని గాఢంగా కట్టుకొంది కృష్ణవేణి - ఉదయరాగం చిదిమి పిక కట్టున్న రేక తీరెండ కడిసుకట్టే కిటికీ అవలకు చూచింది. ఈవల నుండి చూస్తే ఆవలదగుల్కొన్న గండుమీల కనగా తోస్తాయామెకన్నులు - వెతుకులాడే మాపులయితే నేం వెక్కపడే రెప్పల కదలిక లయితే నేం.

ఆమెకేదో కావాలి - ఏదోపెద్దుబాటు ఏదో చక్కబాటు - గిఱ్ఱున తలత్రిప్పికొని, చిత్తశోభ రొంగని చిన్నపిల్లలాగు, పాగిలితను కొంగు, నిద్రిస్తున్నవి. చూచింది,

"ఈవీణతో కూడ నేను ఈచిలుక హృదయంలో... ఇంతటి మనోహరాకృతిగల యీచిలుక వలె! పాడి చివురించిన పట్టు మేను- అన్నివన్నెల కంఠహారము! ఆరెఱ్ఱరి దొండపండు ముక్కు — ముద్దులాడవలెనా —— అదిమెసవిన కలకంఠ మాధుర్యలు చిలకల చిమ్ముతున్నదేమో! అనుభాగ్యము"

"అక్కయ్యక్కయ్య"

త్రుళ్ళిపడ్డది కృష్ణవేణి.

"కృష్ణవేణీ! కృష్ణవేణీ! ఇవురుపాదములు ఎఱ్ఱవారినవా? ఏలా ఆలస్యం?"

పాటున చూచేకు మోహనుడు - ఇంతదనక సిగ్గుచేత ఆమె ముఖావలోకనం అంతధీమాగా చేయలేక పోయాడు.

బహుళపాడ్యమి! వెన్నెలవెలుగుపూత సంజకావిరి తుడిచి చల్లగా ప్రాకింది తోటచెట్లమీదికి.

ఇంటి వసారాలో నీలకంఠం భారతీ ఒండొరుల భుజాలు రాసికొంటూ పచారు చేస్తున్నారు. ఉండి ఉండి తోటవేపు చూస్తూ ఏవో వ్యవహారాల మాటాడుతూ నడుమనడుమ నిలిచి ఆలకిస్తూ.

భారతి:—"ఔను! ఇంతసేపాలించుట చూస్తే వారికి నోళ్ళన్న ప్రేమానుబంధం ఏర్పడినట్టేతోస్తూంది."

కిచకిచనవ్వు మిలమిలనడకా, తడిబడి యూర్పుతో దడదడలాడే గుండె నదిముకొంటూ.

"ఇద్దరూ తగినవారయి పుడు అన్యోన్యానుబంధానికి లోటేమిటమ్మా!"

సావిట్లోనుండి వినవచ్చిందా చడీ మాటలూను. నీలకంఠం గుండె దెబ్బతగిలినట్టు నిలబడి పోయాడు. భారతి ఉత్తరపాటుతో ద్వారంలోకి తొంగిచూచింది అత్యుత్సాహంగా ఆనందంగా నవ్వుమొగంతో తల్లికొరకు వెతుకులాడుతూంది కృష్ణవేణి. ఆశ్చర్యం అడచికొంటూ కిట్టూ అని పిలచింది మెల్లగా భారతి.

"ఏవమ్మా! ఆయిరువురికలయికా బంగారు పలిగారములపొత్తు-రా! చూపిస్తాను. అమ్మా అలాగుండాలి గాని సృష్టి అదియిదీ-సర్దుబాటుగా - రా అమ్మా వస్తా ఇలారా! నాతోటే-ఇదిగో ఈమెట్టెక్కు-చూడు నా చూపుడువ్రేలి త్రోవనే-అటూ, తోటలోకి నిదానించి చూడు!- మన 'జహంగీరు' మామిడిచెట్టు చేరువను అ అటూ-అలాగు' కిలకిలా పిట్టలచడీలాగు నవ్వింది. "ఎం బాగున్నారో అమ్మా!- చూడు-చూడు ఆదీ! ఏం ఏమంటావు. అందంలో అందం ఎలాలీనమై అంద దం అవుతూందో."

భారతి:—(చూచి చూచి తెల్లబోయి- పాడి ఆరిపోయిన కంఠం పెదవులూ తడుపుకొని) ఏమిట కిట్టూ. ఇది కలా? నిజమా? నా కళ్ళయెదుటి దృశ్య నిజమేనా?" "ఆఁ, నిజంకాదూ మరి?" అంది కృష్ణవేణి ఆనందంలో నవ్వులో కులుకులలో తొట్రుబడుతూన్న స్వనంతో!

"ఏమిటిది కిట్టూ?" అంది భారతి పరమాశ్చర్యంతో, పరం కినుకతో.

"గోరచిలుకమ్మా!" పకపకానవ్వుతూ-"నారచన" తియ్యగా కిచకిచానవ్వింది. అలేతరేయి గడగడలాడేటట్టు వెన్నెలమునుగులో.

భారతి:—"ఎవరామె? వాని సంగటిలో?"

కృష్ణవేణి:—"తగినఆమె" కిచకిచా కిలకిలా ప పకానవ్వి- పడబోయి తల్లి భుజం ఊతగా ఆదికొ "సుందరి! సుందరి!" అంది ఆమెచెవిలో.